ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లోని గ్రామాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు తీరొక్క పూలను సేకరించి బతుకమ్మలను అందంగా పేర్చారు. సాయంత్రం బతుకమ్మలను ఒకచోట చేర్చి ఆనందోత్సాహాలతో ఆడిపాడారు. అనంతరం చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేశారు.

– సాక్షి నెట్‌వర్క్


హుజూర్‌నగర్ (చింతలపాలెం) : తమ్మారంలో 25 అడుగుల బతుకమ్మతో నిర్వాహకులు


గరిడేపల్లి : బతుకమ్మ ఆడుతున్న మహిళలు


హుజూర్‌నగర్ : బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న చైర్‌పర్సన్ అర్చన తదితరులు


మేళ్లచెరువు : రామాపురంలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ పద్మ


నేరేడుచర్లలో విజేతలకు బహుమతుల ప్రదానం


నేరేడుచర్ల : విజయదుర్గ ఆలయంలో వేషధారణలో చిన్నారులు


కోదాడటౌన్ : బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలు


మోతె : రావిపహాడ్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


కోదాడటౌన్ : నయానగర్‌లో శివలింగం ఆకారంలో..


మునగాలలో..


హుజూర్‌నగర్ : 10వ వార్డులో..


చిలుకూరులో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


బతుకమ్మతో చిన్నారి పల్లె అక్షిత, కోదాడ


నేరేడుచర్లలోని విజయదుర్గ ఆలయంలో..


హుజూర్‌నగర్ : రెడ్డిబజారులో బతుకమ్మ సంబరాల్లో మహిళలు


నేరేడుచర్లలోని నర్సయ్యగూడెంలో..

క్లుప్తంగా

ఘనంగా మహాచండీ యాగం


మహాచండీ యాగంలో పాల్గొన్న భక్తులు

మేళ్లచెరువు : మండల కేంద్రంలోని శ్రీ వన దుర్గా ఆలయంలో ఆదివారం మహాచండీ యాగం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవి నవరాత్రుల సందర్భంగా అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి గణపతిపూజ, పుణ్యావచనం, సహస్రనామార్చనలు, కంకుమార్చనలు, నీరాజన మంత్రపుష్ప తీర్థవినియోగం వంటి కార్యక్రమాలు నిర్వహించారు.

చిలుకూరులో బీఆర్‌ఎస్‌కు భారీ షాక్


కాంగ్రెస్‌లో చేరిన చిలుకూరు సర్పంచ్ వట్టికూటి చంద్రకళ నాగయ్య తదితరులు

చిలుకూరు : మండలంలో ఎన్నికల వేళ అధికార బీఆర్‌ఎస్‌కు భారీ షాక్ తగిలింది. మండల ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య, జెడ్పీటీసీ బొలిశెట్టి శిరీష, మాజీ ఎంపీపీ బొలిశెట్టి నాగేంద్రబాబు, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వట్టికూటి చంద్రకళ, బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు వట్టికూటి నాగయ్య, చెన్నారిగూడెం సర్పంచ్ కమతం కొండలు, పోలేనిగూడెం గ్రామ మాజీ సర్పంచ్ బాదె అంజనేయులు, బేతవోలు ఎంపీటీసీలు వట్టికూటి ధనమూర్తి, నెమ్మాది సైదాబాబు, బీఆర్‌ఎస్ నాయకులు మండవ సైదులుతో పాటు పలువురు పార్టీకి రాజీనామా చేసి ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, కోదాడ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పద్మావతి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.

సైదులు మృతి తీరనిలోటు

మఠంపల్లి : మండలంలోని మట్టపల్లికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చప్పిడి సైదులు(68) గుండెపోటుతో మృతి చెందడం పార్టీకి తీరనిలోటని ఆ పార్టీ మండల అధ్యక్షుడు భూక్యా మంజీనాయక్ అన్నారు. ఆదివారం ఆయన పీసీసీ ప్రతినిధి బానోతు భాస్కర్‌నాయక్, డీసీసీ ప్రధాన కార్యదర్శి రామిశెట్టి అప్పారావుతో కలిసి సైదులు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ముగిసిన గ్రామస్థాయి కబడ్డీ పోటీలు


కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు

గరిడేపల్లి : మండల పరిధిలోని పోనుగోడులో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న గ్రామ స్థాయి కబడ్డీ పోటీలు ఆదివారం ముగిశాయి. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు దాతలు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ


నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న శ్రీనునాయక్ స్వామి, మాలధారులు

మఠంపల్లి : మండలంలోని కొత్తదొనబండతండాకు చెందిన టీఎస్ జెన్‌కో ఇంజనీర్ బానోతు శ్రీనునాయక్‌స్వామి ఆదివారం స్థానిక నిరుపేద కుటుంబానికి తోటి అయ్యప్పలతో కలిసి బియ్యం, నూనె, పప్పులు తదితర నిత్యావసరాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను పుట్టిన గ్రామంలో పేదలకు తోచినంత సహాయం చేయడం సంతోషంగా ఉందన్నారు. దీంతో స్థానికులు, అయ్యప్పలు ఆయనను అభినందించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు బాలునాయక్, లక్ష్మానాయక్, హనుమానాయక్, రామానాయక్, రాజానాయక్, అనిల్‌నాయక్, మోహన్, నవీన్, నరసింహ, చందూలాల్ తదితరులున్నారు.

త్యాగాలు చేసిన వారికే పార్టీ టికెట్ ఇవ్వాలి

నడిగూడెం : త్యాగాలు చేసిన వారికే పార్టీ టికెట్ ఇవ్వాలని బీజేపీ మండల అధ్యక్షుడు దున్నా సతీష్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బహుజన బిడ్డ ఓర్సు వేలంగిరాజు 42రోజుల పాటు అక్రమ కేసులతో జైలు జీవితాన్ని గడిపారని, అలాంటి నాయకులు పార్టీ బలోపేతం కోసం పని చేశారన్నారు. కరోనా సమయంలో అనేక మందికి నిత్యావసర సరుకులు, మాస్కులు, మందులను నియోజకవర్గ వ్యాప్తంగా పంపిణీ చేశారన్నారు. వచ్చే శాసనసభ ఎన్నికల్లో వేలంగిరాజుకు కోదాడ టికెట్ కేటాయించాలని కోరారు.


కాంగ్రెస్‌లో ఎంపీపీ, జెడ్పీటీసీ చేరిక


ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన ఎంపీపీ, జెడ్పీటీసీ

మునగాల : మండల జెడ్పీటీసీ నల్లపాటి ప్రమీల, ఎంపీపీ ఎలక బిందు ఆదివారం టీపీసీసీ మాజీ అధ్యక్షుడు, నల్లగొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు. ఆదివారం సాయంత్రం కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, మాజీ డీసీసీబీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, నియోజకవర్గ నాయకులు వంగవేటి రామారావులు జెడ్పీటీసీ నల్లపాటి ప్రమీల నివాసానికి చేరుకొని ఎంపీపీ భర్త ఎలక నరేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ భర్త నల్లపాటి శ్రీనివాస్‌లతో చర్చలు జరిపారు. చర్చలు సఫలం కావడంతో హైదరాబాద్ నుంచి కోదాడకు వస్తున్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మార్గమధ్యలో మునగాలలోని జెడ్పీటీసీ నల్లపాటి ప్రమీల నివాసానికి చేరుకొని వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొలిశెట్టి బుచ్చిపాపయ్య, పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి, నాయకులు ఉప్పుల జానకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పద్మావతి సమక్షంలో పలువురి చేరిక

మండల కేంద్రంలోని హరిజన కాలనీకి చెందిన పలువురు బీఎస్పీ, బీఆర్‌ఎస్ పార్టీలకు చెందిన 50మంది నాయకులు, కార్యకర్తలు బీఎస్పీ మండల మాజీ అధ్యక్షుడు పంద జాను, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు చింతకాయల నాగరాజు ఆధ్వర్యంలో ఆదివారం నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి నల్లమాద పద్మావతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఆమె కాంగ్రెస్ కండువాలను కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొలిశెట్టి బుచ్చిపాపయ్య, పార్టీ మండల అధ్యక్షుడు కె.జైపాల్‌రెడ్డి, పార్టీ మండల మైనార్టీ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎండీ.రషీద్, భీమపంగు శంకర్, పార్టీ మండల నాయకులు జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, కొమ్ము ఈదారావు, కాసర్ల కోటేశ్వరరావు, కాసర్ల బోస్, దేవరం రామిరెడ్డి, మండవ శ్రీనివాస్, బచ్చు అశోక్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


కాంగ్రెస్ పార్టీలో చేరిన వారితో మాజీ ఎమ్మెల్యే పద్మావతి

గ్రామాల్లో మెరుగైన వైద్యసేవలు అందించాలి

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి

మఠంపల్లి : గ్రామీణ ప్రాంతాల్లో ఆర్‌ఎంపీలు, పీఎంపీలు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామీణ వైద్యుల సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం నుంచి సీపీఆర్ ట్రైనింగ్ పూర్తిచేసుకున్న ఆర్‌ఎంపీలకు ప్రభుత్వం ఇచ్చిన సీపీఆర్ సర్టిఫికెట్లను ఆయన అందజేశారు. అనంతరం ఆర్‌ఎంపీలు ఆయనను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డి, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు రామచంద్రయ్య, నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిక

మండలంలోని వరదాపురం, భీల్యానాయక్‌తండా గ్రామపంచాయతీల పరిధిలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఆదివారం ఆయా పార్టీలకు రాజీనామా చేసి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో స్థానికంగా బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన పార్టీలో చేరిన వారికి బీఆర్‌ఎస్ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే సైదిరెడ్డి మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని అన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, జెడ్పీటీసీ జగన్‌నాయక్, సర్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డి, బత్తుల సైదయ్య, కృష్ణంరాజు, నాగయ్యయాదవ్, కృష్ణయ్య, నవీన్, హనుమా, గోపి తదితరులు పాల్గొన్నారు.

దాడి కేసులో ముగ్గురి అరెస్ట్

మేళ్లచెరువు : దాడి కేసులో ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్‌ఐ సురేష్ యాదవ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రానికి చెందిన బచ్చు వెంకట్‌రెడ్డి, పడిగపాటి కొండారెడ్డి కుటుంబాలకు కొంతకాలంగా భూతగాదాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో వెంకట్‌రెడ్డి శనివారం వివాదాస్పద భూమిలో పనులు చేయిస్తుండగా పడిగపాటి కొండారెడ్డి అడ్డుకున్నాడు. అనంతరం ఇంటికి చేరుకున్న వెంకట్‌రెడ్డి తన కుమారుడు బచ్చు కొండారెడ్డితో మాట్లాడుతుండగా పడిగపాటి కొండారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, రాజమోహన్‌రెడ్డి వచ్చి వారిపై దాడి చేసి గాయపరిచారు. బాధితుల ఫిర్యాదు మేరకు నిందితులను ఆదివారం జడ్జి ఎదుట హాజరుపరిచినట్లు ఎస్‌ఐ వివరించారు.

కొనసాగుతున్న దేవీ నవరాత్రి ఉత్సవాలు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కనకదుర్గమ్మ ఆలయం వద్ద నిర్వాహకులు భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బత్తిని వెంకన్న, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదిర్శ యరగాని నాగన్నగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మఠంపల్లి : మండలంలోని వివిధ గ్రామాల్లో దేవి శరన్నవరాత్రి పూజలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు సోమయాజుల సూర్యనారాయణమూర్తి శాస్త్రి, శరచ్చంద్ర, శైలజ, మాధురి, దుర్గాభవానీ, ఆయాగ్రామాల ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని విజయదుర్గ ఆలయం, శివాలయంలో కనకదుర్గాదేవిని ఆదివారం శ్రీదుర్గాదేవిగా అలంకరించారు. అనంతరం యజ్ఞం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అన్నదానం ప్రారంభించిన ఎస్‌ఐ

నేరేడుచర్ల : దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మున్సిపాలిటీలోని రెండో వార్డులో భవానీ యూత్ ఆధ్వర్యంలో కొణతం చిన వెంకట్‌రెడ్డి-మంజుల, కొణతం కృష్ణారెడ్డి-సంధ్య, కట్ట గణేష్‌రెడ్డి- సంధ్య దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని స్థానిక ఎస్‌ఐ పచ్చిపాల పరమేష్ ప్రారంభించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు రణపంగు నాగయ్య, ప్రకాశ్, గ్రంథాలయ చైర్మన్ గుర్రం మార్కేండేయ, పాండునాయక్, ఇంజమూరి శ్రీకాంత్, భవానీ మాలాధరణ స్వాములు తదితరులున్నారు.

బృందావనపురంలో అన్నదానం

నడిగూడెం : మండల పరిధిలోని బృందావనపురంలో దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆదివారం నవభారతి యువజన సంఘం ఆధ్వర్యంలో దుర్గాదేవి విగ్రహాల వద్ద అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నడిగూడెం సహకార సంఘం చైర్మన్ పుట్టా రమేష్, ఎంపీటీసీ సునీత, ఆంజనేయులు పాల్గొన్నారు.

గరిడేపల్లి : దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని ముంబాయిగడ్డ, ఎల్‌బీనగర్, మంగాపురంల్లో ఆదివారం అన్నదానం నిర్వహించారు.

లక్ష కుంకుమార్చన, వేదపారాయణం

హుజూర్‌నగర్ : పట్టణంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఆదివారం అమ్మవారు కనకదుర్గా దేవిగా పూజలు అందుకున్నారు. పలుచోట్ల అన్నదానాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పూజారులు, వివిధ పార్టీల నాయకులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

నేరేడుచర్ల : మండలంలోని పెంచికల్‌దిన్న గ్రామం జెడ్పీ ఉన్నత పాఠశాల 1996–2000లో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఆనాటి మధురజ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ముందుగా ఎవరేవరు ఏఏ స్థాయిలో స్థిరపడ్డారో తెలియజేసుకున్నారు. అనంతరం ఆనాటి గురువులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీహరి, భిక్షం, గురువులు గౌరయ్య, మధుమూర్తి, సుగుణ, మహమ్మద్‌అలీ, పూర్వ విద్యార్థులు రమేష్, ప్రవీణ్, సైదులు, బాష, హరి, రాధిక, శ్రీదేవి ఉన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

గరిడేపల్లి : గ్రామపంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆ సంఘం నాయకుడు యాకూబ్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని అన్నారు. నాలుగు నెలలుగా కార్మికుల వేతనాలు పెండింగ్ ఉన్నాయని, పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో సత్యం, రాజు, బాలకృష్ణ, వీరబాబు, వెంకటేశ్వర్లు, నరహరి, రామయ్య, ప్రసాద్, మల్లేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు చట్టసభల్లో ప్రాధాన్యం కల్పించాలి


సమావేశంలో పాల్గొన్న నాయకులు

హుజూర్‌నగర్ : మత్స్యకారులకు జనాభా ప్రాతిపదికన చట్టసభల్లో ప్రాధాన్యం కల్పించాలని తెలంగాణ మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం (టీఎంకేఎంకేఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు శీలం శీను డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలో తెలంగాణ మత్స్యకారులు, మత్స్యకార్మిక సంఘం ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రతి ఏటా బడ్జెట్‌లో రూ.5వేల కోట్లు కేటాయించాలని కోరారు. అన్ని పార్టీలు తమ మేనిఫెస్టోలో మత్స్యకారుల అంశాలు పొందుపర్చాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పి.హుస్సేన్, సీహెచ్.వెంకన్న, టి.యల్లయ్య, ఎం.వెంకటేశ్వర్లు, ఎం.వీరబాబు, బి.కోటయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బైక్ ర్యాలీ


ర్యాలీగా తరలివెళ్తున్న కాంగ్రెస్ నాయకులు

మోతె : కోదాడ నియోజకవర్గ బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌కు రెండోసారి బీఫామ్ ఇవ్వడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ ఎంపీపీ ఆశ, జెడ్పీటీసీ పుల్లారావు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేసి, కోదాడ కాంగ్రెస్ సభకు తరలివెళ్లారు.



సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

LAND FOR SALE

■ ఖమ్మం - సూర్యాపేట హైవేకి 2వ బిట్టు నాయకన్‌గూడెం చెర్వు కింద 5 ఎకరాల వ్యవసాయ భూమి అమ్మకానికి కలదు. హైవే నుండి దారి కలదు. సంప్ర:: 9848773929. [Y-784384]

Services

■ వ్యక్తిగత వ్యవసాయ భూములకు పర్సనల్ రైతులకు, ఉద్యోగస్తులకు, వ్యాపారస్తులకు మొదలగు వారికి ఆర్థిక సలహాలు మరియు సహాయం చేయబడును. సంప్ర: 9034053557 [T-180]

Wanted

■ ప్రముఖ కంపెనీలో జిల్లా/మండలాల వారిగా పనిచేయుటకు కో ఆర్డినేటర్లు కావలెను. Sal: 20,000 ఆపైన, Send Resume వాట్సాప్. ✆ 7330552222. [T-1177903]

■ రామకృష్ణ గ్రూపు (AP NO-1) VJA, HYD. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, ఇంటి/ వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్స్ కావలెను. భోజనం+వసతి+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్ ✆ 92814 52828, 92814 52833 [B-1068147]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించి చిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటన దారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.